
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 20 | జూన్ | 2026 ◆ పేజీలు : 5


## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూన్19(ప్రజాజ్యోతి)** లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి , అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కొత్తూరు ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ కౌన్సిలర్లు,చల్లగుండ్ల నరసింహారావు ,క్రిష్ణయ్య,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.





# ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

- ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలి
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించాలి
- రఘునాథపాలెం మండలం కేంద్రంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కు ప్రజలందరూ తమ పూర్తి వివరాలతో స్వచ్ఛందంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా

మిగతా 2 లో...

### ఆపరేషన్ కు రూ. 7 లక్షలు

# మేమున్నామంటూ చేయూత





- ఖమ్మం కూరపాటి హాస్పిటల్‌లో బాలుడికి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సక్సెస్
- మానవత్వం చాటుకున్న చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్
- ఆపరేషన్ జరిగిన 72 గంటల్లోనే నడిచిన చిన్నారి ఆషీర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** మేమున్నామంటూ ఖమ్మంలోని ప్రముఖ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏడు లక్షల రూపాయల వరకు ఖర్చయ్యే సంక్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్సను, అత్యంత తక్కువ ఖర్చుతోనే విజయవంతంగా పూర్తి చేసి ఆ చిన్నారికి పునర్జన్మ ప్రసాదించింది. ఫిట్స్‌తో చేరిక పరీక్షల్లో ట్యూమర్ గుర్తింపు

మిగతా 2 లో...

## కల్లూరు విద్యార్థులకు క్రీడా కానుక

- ఎంపీ రఘురాం రెడ్డి నిధులతో నూతన క్రీడా ప్రాంగణం ప్రారంభం



**కల్లూరు జూన్ 19 : ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అభివృద్ధికి ఊతమిచ్చేలా చిన్నారులకు నూతన క్రీడా ప్రాంగణాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఎంపీ నిధుల నుండి మంజూరు చేసిన పది లక్షల రూపాయలతో ఈ క్రీడా ప్రాంగణాన్ని ఆధునిక హంగులతో ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎంపీ రఘురాం రెడ్డి క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదలకు ఎంతో అవసరం గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించేందుకు

మిగతా 2 లో...

## శభాష్... సర్పంచ్...!

- ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించిన సర్పంచ్..వార్డు సభ్యురాలు



**నేలకొండపల్లి, జూన్ 19 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయండి...పిల్లలను బడిలో చేర్పించండి అని ప్రచారం చేసే ప్రజాప్రతినిధులను చూశాం.. కానీ ముందుగా వారి పిల్లలను బడిలో చేర్పించి... తరువాత ప్రచారం ను ప్రారంభించారు. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ భూక్యా మౌనిక కుమారుడు గతంలో ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాల ను బలోపేతం లో తాను పాలుపంచుకోవాలని లక్ష్యం తో తన కుమారుడు ను శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. అదే విధంగా స్థానిక పంచాయతీ వార్డు సభ్యురాలు కూరపాటి మాధవి కుమారుడు, కుమార్తె . లు ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నారు. కాగా ఆమె కుమార్తె 4 వ 'తరగతి లో, కుమారుడు 1 వ తరగతి లో చేర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మౌనిక మాట్లా డారు... మన ఊరి బడి ని

మిగతా 2 లో...

## ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు,కార్పొరేషన్,మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు.ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు.డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి,తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు,పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు,మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు,మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన,పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వివరాలు,కావాల్సిన ధృవీకరణలు బూత్ స్థాయి అధికారి సందర్శన సందర్భంగా సిద్ధం గా ఉంచాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రజలందరూ సంపూర్ణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శభాష్... సర్పంచ్...!

(మొదటి పేజీ తరువాయి...)

మనమే బ్రతికించుకోవాలి...ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని చేర్పించినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో మరి కొంత మందిని బడిలో చేర్పిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులను ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బాబురావు, ఉపాధ్యాయులు యం.వీరబాబు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు విద్యార్థులకు క్రీడా కానుక




(మొదటి పేజీ తరువాయి...)

ఇలాంటి సౌకర్యాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జునరావు, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్, చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ కు రూ. 7 లక్షలు... మేమున్నామంటూ చేయూత

(మొదటి పేజీ తరువాయి...)





ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన జి.ఆషీర్ అనే బాలుడు తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 12వ తేదీన కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేరాడు. బాలుడికి వరుసగా ఫిట్స్ వస్తుండటంతో వైద్యులు వెంటనే అప్రమత్తమై సిటీ స్కాన్ నిర్వహించారు.ప్రాథమికంగా బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు,మరింత లోతుగా పరిశీలించేందుకు ఎంఆర్ఐ స్కాన్ చేయించారు. ఇందులో బాలుడి మెదడు లోపలి భాగంలో ట్యూమర్ ( డి ఎన్ ఈ టి ) ఉన్నట్లు నిర్ధారణ అయింది.రూ. 7 లక్షలు అవుతుందనడంతో దిక్కుతోచని స్థితిలో ఈ ఆపరేషన్ చేయడానికి హైదరాబాద్‌లో రూ. 7 లక్షల వరకు ఖర్చవుతుందని తెలియడంతో, అంత స్తోమత లేని బాలుడి తల్లిదండ్రులు చేతులెత్తేశారు. చివరకు దిక్కుతోచని స్థితిలో కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌ను ఆశ్రయించి తమ ఆవేదనను వెలిబుచ్చారు .బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన డాక్టర్ ప్రదీప్ కుమార్ లాభాపేక్ష పక్కన పెట్టి,అత్యంత తక్కువ ఖర్చుతో ఇక్కడే సర్జరీ చేపించాలని నిర్ణయించారు.రంగంలోకి నిపుణుల బృందం ఈ నెల 14వ తేదీన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో నిపుణులైన వైద్య బృందం రంగంలోకి దిగింది.ప్రముఖ పీడియాట్రిక్ న్యూరో సర్జన్ డాక్టర్ తరంగ్ వోరా,అనస్తీసియా నిపుణులు డాక్టర్ రవి కుసుమరాజు, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ బ్రహ్మ కుమార్, ఓటి టెక్నీషియన్స్ రవి,అభిరామ్‌లు కలిసి అత్యంత సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ట్యూమర్ ను తొలగించారు. అద్భుతమైన ఈ సర్జరీ ముగిసిన కేవలం 72 గంటల్లోనే బాలుడు పూర్తి కోలుకుని నడవడం విశేషం. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుదైన సర్జరీని సక్సెస్ చేసిన వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి డి.ఈ.ఓ కి వినతి పత్రం అందించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

- ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- నానబాల రామకృష్ణ,అర్వపల్లి నగేష్.



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లా విద్యాశాఖ అధికారి (డి.ఈ.ఓ) సదానందంను,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( హెచ్ – 2843) నాయకులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ,అర్వపల్లి నగేష్‌ల ఆధ్వర్యంలో కలిశారు.అనంతరం మాట్లాడుతూ,ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల్లో మాయొక్క జర్నలిస్టుల పిల్లలకు 2026–27 సంవత్సరాలకు ఫీజుల్లో 50 శాతం రాయితీ గురించి,జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న, జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం ప్రైవేట్ స్కూళ్లలో 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తున్నందుకు,తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ప్రస్తుతం మన జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మంది జర్నలిస్టులు వేతనాలు లేక,నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక,కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేకపోతున్నారు. కావున తమరు జర్నలిస్టుల పిల్లలకు 2026–27 విద్యా సంవత్సరాల్లో ప్రతి ప్రైవేట్ కళాశాలలో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని, విజ్ఞప్తి చేసారు. మా జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రత్యేక రాయితీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మాయొక్క విజ్ఞప్తిని మన్నించి రాబోయే 2026–27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీ.వో సర్క్యులర్ జారీ చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్ల రాకేష్ రెడ్డి,ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, మామిడాల కిరణ్,వంగపుంగమ గౌడ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని,టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్,టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ ,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న జరిగే మున్సిపల్ వర్కర్స్ మహాసభను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఈనెల 23న రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లోని కాటేదాన్ లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ శ్రమజీవులకు పిలుపునిచ్చారు . శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీలోని ఎదులాపురంలో మున్సిపల్ కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆ మహాసభలో చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఇటీవల ముఖ్యమంత్రి విడుదల చేసిన కనీస వేతనాల చట్టంలో కనీస వేతనాలే లేవన్నారు. గ్రామ పంచాయతీలు, పురపాలికలు, మున్సిపల్ కార్పొరేషన్ల వారీగా మూడు జోన్లుగా విభజించి, ఆయా జోన్లలో నైపుణ్య కేటగిరీల వారీగా కనీస వేతనాలను కార్మిక శాఖ ఖరారు చేయటం ఏమిటన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లను జోన్–1, మున్సిపాలిటీలను జోన్–2గా, గ్రామాలు, ఇతర ప్రాంతాలు జోన్–3గా ప్రకటించిన కారణంగా చాలామందికి ప్రస్తుతం వస్తున్న వేతనంలో కోతల విధించే అవకాశం ఉందన్నారు.. కొత్తగా హైస్కిల్డ్ కేటగిరీని చేర్చి జోన్–1లో కనీస వేతనాన్ని రూ.20 వేలుగా పెంచిందనీ వాస్తవానికి ఈ కేటగిరీలో పనిచేస్తున్న వారికి అంతకంటే ఎక్కువ జీతాన్ని ప్రస్తుతానికే అందుకుంటున్నారన్నారు. కార్మికులకు ప్రస్తుత ఎంత జీతం వస్తుంది ఎంత ఇవ్వాలి అని అవగాహన లేకుండా జీవోలు తయారు చేయటం అధికారుల బాధ్యతారహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. ఎన్ని సంవత్సరాలు అయినా పారిశుద్ధ కార్మికులను అన్ స్కిల్డ్ వర్కర్లుగానే పలకరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సీనియార్టీని బట్టి పారిశుద్ధ కార్మికులకు కూడా జీతాలు పెంచాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులతో కలిసి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు తో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరణ చేపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ & ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నీలం నాగరాజు, జిల్లా నాయకురాలు బల్లి ఉప్పమ్మ, బద్దల పిచ్చమ్మ, ఘనపరపు అమర్తమ్మ, దిండిగల విజయ, ధర్మాల మరియమ్మ , వేల్పుల చిన్న భద్రమ్మ , సమ్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి అగ్రనేత లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు,జిల్లా కె కె సీ అధ్యక్షులు విప్లవ కుమార్ మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ మాట్లాడుతూ ముందుగా రాహుల్ గాంధీ కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాల ప్రజల మనోభావాల తెలుసుకొనేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో పాదయాత్ర చేసి బలంగా ప్రజల లోకి వెళ్లారని, మంచి నాయకత్వ పరిమగల నిస్వార్థ రాజకీయ నాయకుడని కొనియాడుతూ ఆయన భవిష్యత్ లో మరెన్నో జన్మదినోత్సవములు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, దామా స్వరూప,అధికార ప్రతినిధి బచ్చలకూర నాగరాజు, దేవత్ శంకర్ నాయక్, జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, కమతం రామకృష్ణ ,గడ్డం వెంకటయ్య,ఏలూరి రవికుమార్,బీరెడ్డి రమేష్,ఫరీద్ ఖాద్రి,కిలారు వెంకటరమణ,వెంకట్రావు నాయక్,బండి నాగేశ్వరరావు,సాదె శంకర్,గాదర్ బాబా, చంద్రిక,అన్నపూర్ణ,నీలవేణి,బలుసు లక్ష్మీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీరు, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

- **ఆరు పోస్టులకు 70 మందికి పైగా దరఖాస్తులు**



**కారేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి:** ప్రీ ప్రైమరీ ఇన్స్పెక్టర్ & ఆయాల ఎంపికలకు శుక్రవారం మండల పరిధిలోనే ఎంఈఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సింగరేణి మండల పరిధిలోనే విశ్వనాథపల్లి, పేరుపల్లి, టేకులగూడెం పాఠశాలలలో ఖాళీగా ఉన్న ఆరు పోస్టులకు గాను ఈ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ పోస్టులకు సంబంధించి మండల వ్యాప్తంగా 70 మందికి పైగా నిరుద్యోగ యువతీ ,యువకులు ఉన్నత చదువులు చదివిన వారంతా ఈ పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరికీ మండల విద్యాశాఖ కార్యాలయంలో తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో (ఇన్చార్జి) మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి

- **బోనకల్ మండల సిఐటియు డిమాండ్**
- **సిఐటియు ఆధ్వర్యంలో తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు**



**బోనకల్, జూన్ 18(ప్రజా జ్యోతి):** అంగనవాడి టీచర్స్ ,హెల్పర్ కు ప్రతినెల ఒకటో తేదీన వేతనం చెల్లించాలని బోనకల్ తాసిల్దార్ చల్లారి సుధాకర్ కు సిఐటి యు ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ... అంగన్వాడి హెల్పర్లకు వేతనాలు సకాలంలో రావట్లేదని, ఎప్పుడొస్తాయో స్పష్టత ఉండటం లేదని, దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేతనాలు ప్రతి నెల ఒకటో తేదీన వచ్చే విధంగా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పీఎం మొత్తం 4 1 31 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం చేయాలని ,ఐసిడిఎస్ కు అత్యంత ప్రమాదకరమైన ప్రస్తుతం ఫ్రీ ప్రైమరీ పీఎం విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని, ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సమస్యల్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ రాణి, చేబ్రోలు ఉషా ,గండు శివ నాగేంద్రమ్మ , బానోతు ఉష గంగిరేకుల నాగలక్ష్మి, మిరియాల రమాదేవి, ఏ జయమ్మ ,ఏ శైలజ, ఆర్ అనిత తదితరులు ఉన్నారు .

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డుకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారురాలు చింతల వెంకట రమణమ్మకు రూ.22,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు స్థానిక నివాసంలో శుక్రవారం అందజేశారు.ఈ ఆర్థిక సహాయం సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైనట్లు తెలిపారు.లబ్దిదారురాలు మాట్లాడుతూ...అనారోగ్య చికిత్స ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం ఉపశమనంగా మారిందన్నారు. తనకు చెక్కు మంజూరు చేయడంలో సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు దండి సురేష్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లూరులో సీ పీ ఆదేశాలతో ఎరువుల దుకాణాల్లో సోదాలు

- **గడువు తీరిన విత్తనాలే అంటగడుతున్నారా? అధికారుల ఆరా**



**కల్లూరు, జూన్ 19 : ప్రజా జ్యోతి** కల్లూరు లో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలను అరికట్టేందుకు కల్లూరు పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా దాడులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కల్లూరు మండలంలోని ఫర్టిలైజర్స్ మరియు సీడ్స్ షాపుల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎస్సై హరిత, వ్యవసాయ శాఖ ఏవో రూప పాల్గొన్నారు. దుకాణాల్లో విక్రయాల రికార్డులు, స్టాకు వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశాన్ని ఆరా తీశారు. ప్యాకెట్ల పై ముద్రించిన వివరాలు తయారీ తేదీలు గడువు తేదీలు కంపెనీ గుర్తింపు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో నష్టం వాటిల్లినా చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువులను గుర్తిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలనే రైతులకు విజ్ఞప్తి చేశారు. నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కు పాదం మోపుతామని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## విత్తన షాపులలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

- **విత్తన అమ్మకాలపై ప్రత్యేక నిఘ**



**కారేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి:** నకిలీ విత్తనాలు అరికట్టడం కోసం పోలీస్, వ్యవసాయ శాఖ సంయుక్త అధికారులతో ప్రభుత్వ ఏర్పాటుచేసిన మండల టాస్క్ ఫోర్స్ టీం శుక్రవారం సింగరేణి మండలంలోని వివిధ విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. కారేపల్లి ఎస్సై బైరు గోపి, ఏవో బట్టు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విత్తన దుకాణాల తనిఖీ చేసి విత్తనాల శాంపిల్స్ సేకరించారు. విత్తన స్టాక్ ను, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్ లను వారు పరిశీలించారు. తగిన పత్రాలు లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ అధికారులు విత్తన దుకాణదారులను ఆదేశించారు. గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు అమ్మే వారి వివరాలు పోలీస్ శాఖ తెలియజేయాలని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాధ్యత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**కారేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్య రాములు నాయక్ శుక్రవారం విస్తృతంగా పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. భాగ్యనగర్ తండా వార్డు సభ్యులు భూక్య కిషన్ కుమారుడుకి ఇటీవల కారు ప్రమాదంలో గాయాలవ్వడంతో బాధితుడి ఇంటి కి వెళ్లి పరామర్శించారు. ఆల్యాతండాలో సీనియర్ నాయకులు దారవత్ రాం జీ తండ్రి హరిసింగ్ గురువారం మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుట్టకిందగుంపు లో అనారోగ్యంతో ఉన్న మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా, ఉషా తండ్రి షేక్ సైదాను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నిత్యం అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, భూక్య రాంకిషోర్, వాంకుడోత్ నరేష్, ఏన్కూరు మండల మాజీ అధ్యక్షుడు బాణోత్ సురేష్, నాయకులు గుగులోత్ హారు, బాణోత్ కోటి, వాంకుడోత్ కరణ్ సింగ్, వాంకుడొత్ సతీష్, గుగులోత్ సురేష్, జాల సాంబ, 8వ వార్డు సభ్యులు గుగులోత్ నాగేశ్వరరావు, దస్తగిరి, మన్సూర్, ఖలీల్, సర్వర్ పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**మధిర ప్రజా జ్యోతి** సాధారణంగా అక్షరాభ్యాసం ప్రైవేటు పాఠశాలలో నిర్వహించడం మనం గమనిస్తూనే ఉంటాం అందుకు భిన్నంగా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఈ సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించడం శుభ పరిణామం ఇలాంటి కార్యక్రమం మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ మహాదేవపురం పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత కుమారి మహాదేవపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధు సమాధానం , ఉపాధ్యాయులు వినోద రావు , డివి , వీణ , లక్ష్మీ ప్రియా బాజీ ఖాన్ పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలచే ఓనమాలు దిద్దించి ఆశీర్వదించారు.



## పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు
- యూనిఫాంలు, కిట్లు, అల్పాహారం ఎక్కడ?
- మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ



**బోనకల్, జూన్ 19(ప్రజా జ్యోతి ):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు అం దించకపోవడం బాధాకరమని బోనకల్ మండల మాజీ జడ్పీటీసీ బానోతు కొండ అన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల ప్రారం భం రోజే ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ బోనకల్ మండలంలోని పాఠశాలల్లో అది అమలవుతున్నట్లు ఎక్కడ కనిపించడం లేదన్నారు. అలాగే మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీగా కొనసాగుతున్నాయని, దీంతో విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాలను పునర్నిర్మించి విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంలో విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తామని ప్రకటించిన విద్యా కిట్లు ఇప్పటివరకు అందకపోవడం బాధాకరమన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ కూడా పూర్తి స్థాయిలో జరగడం లేదని ఆరోపించారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని బానోతు కొండ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మిల్లు ఆవరణంలో మంటలు

- ఒక స్కూటీ,25 టేకు చెట్లు, విద్యుత్ మోటార్, పైపులు దగ్ధం.



**కారేపల్లి, జూన్19, ప్రజా జ్యోతి:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లోని రైస్ మిల్లు ఆవరణంలో భారీగా మంటలు చెలరేగి 25 టేక్ చెట్లు,నూతన స్కూటీ, విద్యుత్ మోటార్ తోపాటు పైపులు దగ్ధం అయ్యాయి. శుక్రవారం సాయంత్రం మిల్లు సమీపంలోని ఇంటికి ఏర్పాటుచేసిన సర్వీస్ వైరు షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పక్కనే ఉన్న మిల్లు ఆవరణంలోకి మంటలు చొచ్చుకు పోయి చెట్టు కింద నిలిపి ఉంచిన నూతన స్కూటర్,ఏపుగా పెరిగిన 25 కు పైగా టేకు చెట్లు మిల్లు నీటి కోసం ఏర్పాటుచేసిన మోటారు, పైపులతో సహా పూర్తిగా కాలిపోయాయని మిల్లు నిర్వాహకులు రామిరెడ్డి తెలిపారు. ఒకేసారి మంటలు అనుకోకుండా లేవడంతో క్షణాల్లోనే భారీ గాలులు వీచడం వల్ల మంటలు వ్యాపించడంతో మిల్లు ఆవరణంలో ఉన్న మిల్లు నిర్వాహకులు సూరపు రెడ్డి రామిరెడ్డి,సూరపు రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,భజ్యతండా సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు,జోగు గూడెం సర్పంచ్ భర్త భూక్య లక్ష్మణ్ మరికొందరు కలిసి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా గాని భారీగా మంటలు వ్యాప్తి చెందగా వెంటనే ఇల్లందు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది. దీంతో మిల్లుకు భారీ ప్రమాదం తప్పినట్లు అయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.చివరగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ నీళ్ల ట్యాంకర్ తో వచ్చింది. ఇల్లందు అగ్నిమాపక శాఖ అధికారులు ఎం నవీన్,జి రామారావు,జి మల్సూర్, కే శ్రీనివాసరావు,బి అఖిల్ తదితరులు మంటలను ఆర్పిన వారిలో ఉన్నారు.

# శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల బుక్స్ గోదాం సీజ్

- సీజ్ చేసిన ఎంఈఓ




**సత్తుపల్లి జూన్19(ప్రజా జ్యోతి )** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు, ఇతర స్టేషనరీ సామగ్రిని విక్రయించేందుకు ప్రత్యేకంగా గోదాంను ఏర్పాటు చేసిన సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.విద్యార్థి సంఘాల ఫిర్యాదుపై స్పందించిన సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి (ఎం.ఈ.ఓ యన్. రాజేశ్వరరావు పాఠశాలను తనిఖీ చేసి, అక్రమంగా నిర్వహిస్తున్న బుక్స్ గోదాంను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎఐఎస్ ఏ జిల్లా కార్యదర్శి జమ్మి అశోక్, జార్జిరెడ్డి పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్.మందా సురేష్,బి ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యాసంస్థలే విద్యార్థులకు బలవంతంగా పుస్తకాలు, నోట్బుక్స్, యూనిఫాంలు, స్టేషనరీ సామాగ్రి విక్రయించడం అనైతిక చర్య అని విమర్శించారు.జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులను దోపిడీ చేస్తూ పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామాగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నాయని వారు ఆరోపించారు. ఇటువంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా విద్యా హక్కు చట్టం (ఆర్.టి.ఇ యాక్ట్ ) మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించే విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి చిలుముల అజయ్, విద్యార్థి సంఘ నాయకులు సాయి, బాలాజీ, రాము తదితరులు పాల్గొన్నారు.

## పల్లపాటి మల్లమ్మ మృతికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



**కారేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన పల్లపాటి మల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడంతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా లక్ష్మి మదన్లాల్ ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పల్లపాటి మల్లమ్మ మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్, డొంకెన రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎస్.కె గౌసుద్దీన్, జడల కళ్యాణ్, బానోతు రాజేష్, భూక్యా మధు, తెలగర్ల రామారావు, పొడుగు హరీష్, బిఆర్ఎస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ ధరావత్ వికాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మల్లమ్మకు నివాళులర్పించారు.

## 15 ఏళ్ల నిరీక్షణ... సిసి రోడ్డు నిర్మించిన ఎమ్మెల్యే రాగమయి

- సిసి రోడ్డు నిర్మించి ప్రజా సమస్య తీర్చిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి జూన్19(ప్రజా జ్యోతి )** గత ప్రభుత్వ హయాంలో సిసి రోడ్డు కోసం ఎన్ని సార్లు మొరపెట్టుకున్న,ఫలించని నిరీక్షణ, కాంగ్రెస్ హయాంలో అధిక మెజారిటీతో గెలిచిన శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి,మాకు రోడ్డు లేదు అని 5వ వార్డ్ సభ్యులు వెళ్లి ఆమెకు విన్నవించుకున్నారు. కచ్చితంగా సమస్యల తీరుస్తానని హామీ ఇచ్చి, అదేవిధంగా అవార్డులో సిసి రోడ్డు నిర్మించి ఆ సమస్యను తీర్చినారు. ఈ విధంగా పూర్తి చేసిన సిసి రోడ్డును మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వార్డ్ కౌన్సిలర్ హకీమ్ శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి ఆనందంగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక శాసన సభ్యురాలు అండదండలతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ విధంగా ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న సమస్యకు పరిష్కారం చూపడం వల్ల వార్డులో ఉన్న ప్రజలందరూ,స్థానిక శాసనసభ్యురాలు కు, మున్సిపల్ చైర్ పర్సన్ కి,వార్డ్ కౌన్సిలర్ కు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టుల ఉద్యమం ఉధృతం

- రెండవ రోజు తహశీల్దార్ కు వనతి పత్రం
- సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదు జర్నలిస్ట్ జేఏసి



**సత్తుపల్లి జూన్19(ప్రజా జ్యోతి )** ఆర్.సి ఇంచార్జ్ గా పనిచేస్తున్న జర్నలిస్టులకు జిల్లా ఎడిషన్ కార్డులు ఇచ్చి,రాష్ట్రస్థాయిలో బస్ పాస్ సౌకర్యం కల్పించాలని సత్తుపల్లి జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మార్వో పున్నం సత్యనారాయణకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా లేని నిబంధనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా జీవో 252 తీసుకొచ్చి ఆర్.సి ఇంచార్జ్ లుగా ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మండల అక్రిడేషన్ కార్డులు ఇచ్చి, జిల్లా బస్సు పాసులు ఇవ్వడం జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. తక్షణమే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు జిల్లా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసి,బస్సు పాస్, హెల్త్ కార్డ్, జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు మాదిరాజు సుధాకర్, ఎండి షైబుద్దిన్, చిన్నిని బాలకృష్ణ, షేక్ ఖాదర్ బాబా, నిమ్మగడ్డ శ్రీకాంత్, రామిశెట్టి లక్ష్మణరావు, భీమిశెట్టి రాము, బి.వి.రామారావు, తడక మళ్ళ దేవ, బేతి ఆనంద్, కె. సతీష్, రాజేష్ రెడ్డి, కె. బాలాజీ, చీపు గంగాధర్, బొల్లిపోగు సురేష్, గురవయ్య, కొత్తపల్లి సుధాకర్, మునీర్, కాకర్ల జగన్, బల్లెం చిరంజీవి, కోట అశోక్ రాజ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 19 ప్రజా జ్యోతి:** ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయగూడెం లో శుక్రవారం రాత్రి సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దేశానికి రాహుల్గాంధీ లాంటి నాయకులు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన నరసింహారావు, నాగరాజు, కోసూరి రాజబాబు, పానకాలు, కాలంగి తిరపయ్య, వెంకట్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడికి పట్టం.. ప్రైవేటుకు దీటుగా దెందుకూరు పాఠశాల!

- వివిధ ప్రవేటు పాఠశాలల నుంచి దెందుకూరు ప్రాథమిక పాఠశాలలో భారీ చేరికలు
- మండలానికే ఒక ఆదర్శంగా దెందుకూరు ప్రాథమిక పాఠశాల
- పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను అభినందించిన సీఎంఓ అధికారి



**మధిర, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య దొరుకుతుందా?" అన్న సంశయాలకు మధిర మండలంలోని దెందుకూరు ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ పాఠశాల)గట్టి సమాధానం చెబుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న అత్యాధునిక వసతులు,ఉపాధ్యాయుల నిబద్ధతతో కూడిన బోధన ఇప్పుడు తల్లిదండ్రుల నమ్మకాన్ని గెలుచుకుంటోంది.ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని రీతిలో ఈ పాఠశాల రూపుదిద్దుకోవడంతో, చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు ఈ బడి వైపు పరుగులు తీస్తున్నారు.

### ››› విద్యార్థుల రాకతో పెరిగిన కళ

దెందుకూరు ప్రాథమిక పాఠశాలలో అందుతున్న విద్యాబోధనపై నమ్మకంతో, వివిధ ప్రైవేటు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు బారులు తీరారు. కేవలం ఇటీవల కాలంలోనే సుమారు 32 మంది విద్యార్థులు ప్రైవేటు బడుల నుంచి వచ్చి ఇక్కడ చేరడం విశేషం. దీంతో పాఠశాలలోని మొత్తం విద్యార్థుల సంఖ్య 82కు చేరి, క్యాంపస్ అంతా సందడిగా మారింది.

### ››› క్షేత్రస్థాయిలో సీఎంఓ పరిశీలన

దెందుకూరు ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించిన సీఎంఓ అధికారి భబోజీ ప్రవీణ్ కుమార్,తరగతి గదుల్లోని విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను, ఉపాధ్యాయుల బోధనా శైలిని దగ్గరుండి గమనించిన ఆయన,ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల పై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాఠశాల ప్రాంగణంలో నెలకొన్న పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణను ప్రత్యేకంగా అభినందించారు.

### ››› సిబ్బంది పెంచాలి : ప్రధానోపాధ్యాయుల విన్నపం

విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో, నాణ్యమైన బోధనను నిరంతరాయంగా కొనసాగించడానికి అదనపు సిబ్బంది అవసరమని ప్రధానోపాధ్యాయులు డి. శ్యామలారావు సీఎంఓకు వివరించారు.ఈ క్రమంలో, గతంలో డిప్యూటేషన్ మీద వెళ్లిన ఉపాధ్యాయుడిని తిరిగి ఇదే పాఠశాలకు నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టేందుకు ఈ నియామకం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు.

### ››› బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ బృందం

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు,డి శ్యామలారావు,జి. సునీత, నాగరాజు కృషిని సీఎంఓ ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలు కేవలం అక్షరాలను నేర్పే చోటుగానే కాకుండా, వ్యక్తిత్వ వికాసాన్ని కూడా అందించే కేంద్రాలుగా మారుతున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.దెందుకూరు ప్రాథమిక పాఠశాల ఇప్పుడు మధిర మండలానికే ఒక ఆదర్శంగా నిలిచి, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేస్తోంది అని అన్నారు.

# మద్యం మత్తులో వీరంగం...!

- రాజీవ్ గాంధీ కటౌట్ తొలిగింపు కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదం
- పోలీసుల కు అప్పగించిన వైనం





**నేలకొండపల్లి, జూన్ 19 ప్రజా జ్యోతి:**మద్యం మత్తులో ఓ వ్యక్తి వీరంగం సృష్టించాడు...రాజీవ్గంధీ కటౌట్ ను తొలిగింపు..కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదం...: పోలీసుల కు అప్పగించిన వైనం...వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఓ వ్యక్తి మద్యం మత్తులో ప్రధాన సెంటర్ లో వీరంగం సృష్టించాడు. అరుపులు, కేకలు పెడుతూ అటు, ఇటు పరుగులు పెట్టాడు. ఆ సమయంలోనే ప్రధాన సెంటర్ లో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్గంధీ కటౌట్ ను తొలిగించాడు. చాకలి ఐలమ్మ విగ్రహం కు అడ్డుగా ఉండవద్దని కటౌట్ ను బలవంతంగా పీకేశాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఘటనా స్థలం కు చేరుకుని మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ని నిలదీశారు. "పొంతన లేని మాటలతో కాంగ్రెస్ నాయకుల తో వాగ్వివాదం కు దిగాడు. సెంటర్ లో ఏం జరుగుతుందోనని పెద్ద ఎత్తున ప్రజలు చేరుకున్నారు. కాంగ్రెస్ నాయకుల పోలీసులకు సమాచా రం ఇవ్వటంతో స్థానిక పోలీసులు సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఆ కటౌట్ ను తిరిగి నిలబెట్టారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి సర్పంచ్ కుక్కల నరేష్, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, రెడ్డిమళ్ల బాబురెడ్డి, కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ కింద వేసి ధ్వంసం

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి విపరీతమైన శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రోడ్డుపై పరిచి రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.బైక్ ల విషయంలో స్టైల్ కోసం కొంత మంది యువకులు,ఆకతాయిలు తమ బైకులకు శబ్దం ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను అమర్చుకుంటూ ఆ సైలెన్సర్ల అర్థాన్నే మార్చేస్తున్నారని అన్నారు.ఇంకొంత మందైతే ఆ సైలెన్సర్లకు రంధ్రాలు చేసి మరీ సౌండ్ వచ్చేలా చేస్తున్నారని, అది ఢాం ఢాం అంటూ పెద్దగా సౌండ్ చేసుకుంటూ పోతే, అదో రకమైన పైశాచిక ఆనందమన్నారు.సైలెంట్ గా పోయేవాళ్లు ఆ సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు విని భయపడుతున్నారని అన్నారు.వయసు పైబడిన , గుండె జబ్బులు ఉన్నవారికైతే గుండె ఆగినంత పనౌతుందని అనేక ఫిర్యాదు వచ్చాయని, ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలో సైలెన్సర్లపై కొరడా ఝుళిపించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్ లకు పెద్దగా శబ్దం వచ్చేలా అమర్చిన సైలెన్సర్లను గుర్తించామన్నారు.అధికంగా శబ్దం చేస్తున్న 1650 బైకులను గుర్తించి వాటి సైలెన్సర్లను తీయించి, రోడ్డుపై ఇలా పేర్పించి.. రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించామన్నారు.యువత ఎక్కువగా తమ బుల్లెట్ వాహనాలకు అధిక మోతాదులో శబ్దం వచ్చే సైలెన్సర్లను వాడుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇకపై వాహనాలకు అధిక శబ్దం చేసే హారన్లపైనా దృష్టి సారిస్తామని ఆయన చెప్పరు.

# యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి

- ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు



**బోనకల్, జూన్ 19 (ప్రజా జ్యోతి):** యూరియా యాప్ ను వెంటనే రద్దు చేసి, పాత విధానంలోనే యూరియాను రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ముష్టికుంట్ల ప్రాథమిక సహకార పరపతి సంఘాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. యూరియా కోసం వచ్చిన రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ... యాప్ విధానం కారణంగా స్మార్ట్ఫోన్ లేని మహిళలు, వృద్ధ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యూరియా కోసం గంటల తరబడి ఫోన్ల ముందు, సొసైటీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది రైతులకు స్మార్ట్ఫోన్లు వాడకం, అన్లైన్ బుకింగ్ విధానాలపై అవగాహన లేకపోవడంతో వ్యవసాయ అధికారులపైనా, ఇతరులపైనా ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. యాప్ ద్వారా కాకుండా పాత విధానంలోనే యూరియాను సొసైటీలకు పంపిస్తే రైతులు నేరుగా డబ్బులు చెల్లించి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి నిబంధనలు లేకుండా యూరియా బస్తాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సొసైటీలలో తగినంత యూరియా నిల్వలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, డిహెచ్పిఎస్ మండల కన్వీనర్ కాకాటి కరుణాకర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు అభ్యుదయ వాది ఆకిటి వెంకటేశ్వరరావు అలియాస్ ఎ .వి .రావు ని ఆదుకోవాలి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ ఉద్యమకారులు ముదిరాజ్ సంఘం నాయకులు ఏవి రావు ని తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కమ్యూనిస్టు పార్టీ నుండి తెలంగాణ కోసం ఉద్యమ పార్టీ అయినా ఓల్డ్ టిఆర్ఎస్ పార్టీ పార్టీలో చేరి 2001 మలిదశ ఉద్యమ కారునిగా పాలేరు నియోజకవర్గ వ్యవస్థాపక అధ్యక్షులుగా పని చేసినటువంటి ఏవి రావు అప్పట్లో ప్రజలకు సేవ చేసే సామాజికవేత్త అభ్యుదయ వాదిగా నాయుడుపేటలో ప్రాముఖ్యమైన పేరు గడించారు.ఆర్టీసీ ఉద్యోగి అయినప్పటికీ ఉద్యోగాన్ని పక్కనపెట్టి ఉద్యమాలలో పలు పోరాటాలు చేశారు ఆయన ఉద్యమ నేపథ్యం అంతా రాసి పెట్టుకున్నారు ఆనాటి టిఆర్ఎస్ కండువను భద్రంగా దాచి పెట్టుకున్నారు ఇప్పటికీ టిఆర్ఎస్ నేతగానే ఆయన వృద్ధాప్యానికి చేరారు ఇప్పుడు ఆయనకు కుదరని వ్యాధి క్యాన్సర్ గడ్డల రూపంలో వేధిస్తోంది అప్పటి టిఆర్ఎస్ నాయకులు ఇప్పటి టిఆర్ఎస్ నాయకులు, పాలేరు నియోజకవర్గం కందాల ఉపేందర్ రెడ్డి అధికార పార్టీ మంత్రి మంత్రివర్యులు,శాసనసభ్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,ఉద్యమకారుడైన ఏవి రావు ని ఆదుకోవాల్సిందిగా ఆనాటి టిఆర్ఎస్ మహిళా విభాగం రూరల్ అధ్యక్షురాలు రమాదేవి పిలుపుమేరకు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, కొప్పెర జానకి రాములు జాతీయ బీసీ అధ్యక్షురాలు తెలంగాణ ఉద్యమ నేత కొరివి ధనలక్ష్మి బీసీ సంఘం నాయకులు సంగమేశ్వర రావు తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ మంద వెంకటేశ్వర్లు నర్ల శేషయ్య గోల్కొండ అంజయ్య కొరివి చైతన్య మనోహర్ కొమ్ము లక్ష్మి, నాంచారి తదితరులు ఏవి రావు ఇంటికి విచ్చేసి ఆయన నాదుకోవాల్సిందిగా కోరడమైనది.